Telugu National Daily

శనివారం | 03 ఆగస్టు 2024

# కొన్ని పథకాల నిధులు ఖర్చు కాలేదు

**దళితబంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపుల్లో భారీగా ఖర్చు కాలేదు**

**సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2.06 లక్షల కోట్లకు పెరిగింది**

**ఎపి నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదు**

**శాసనసభలో 2022-2023 కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన ప్రభుత్వం**

ప్రజాపక్షం / హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగిందని, 2023 మార్చి నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగిందని కాగ్ నివేదిక వెల్లడించింది. రూ.2,749 కోట్ల మేరకు ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారని వివరించింది. ఎపి నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదని నివేదికలో తెలిపింది. ఇళ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్పామ్ పథకాలకు కేటాయించిన నిధులు ఖర్చు కాలేదని స్పష్టం చేసింది. 2023-24 ఆర్థిక ఏడాదిలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో శుక్రవారం ప్రవేశపెట్టింది. "దళితబంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపుల్లో భారీగా ఖర్చు కాలేదని వెల్లడించింది. '2022-23లో ప్రభుత్వం ఇచ్చిన రుణాలు, అడ్వాన్సు 150 శాతం పెరిగాయి. సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసింది. 2022-23లో బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా వేయగా ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,829 కోట్లు అందించింది. రాష్ట్రాభివృద్ధి రుణాలపై వడ్డీపై ఖర్చు తక్కువగా అంచనా వేస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను భారీగా అంచనా వేస్తున్నారు.' అని కాగ్ నివేదికలో పేర్కొంది. కాగా తెలంగాణ రాష్ట్రం సొంత పన్నుల రాబడి గణనీయంగా 17 శాతం పెరిగిందని కాగ్ నివేదిక వెల్లడించింది. రాష్ట్రం రెవెన్యూ రాబడులు గణనీయంగా పెరిగాయని కాగ్ నివేదికలో వెల్లడించింది. రాష్ట్ర జిఎస్‌డిపి 2021-22తో పోలిస్తే 2022-23లో 16 శాతం పెరిగిందని పేర్కొంది. రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం తగ్గిందని వెల్లడించింది. సొంత పన్నుల రాబడి గణనీయంగా 17శాతం పెరిగిందని నివేదిక తెలిపింది.

# పూచీకత్తు రుణాలపై గోప్యత!

## జీఎస్‌డీపీలో రుణాలు 35.64 శాతం.. 15వ ఆర్థిక సంఘం సిఫారసులకు మించి అప్పులు

» ఆర్థిక స్థితిగతుల నివేదికలో బీఆర్‌ఎస్ సర్కారు నిర్వాకాలను ఎండగట్టిన కాగ్

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రుణాల విషయంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తూర్పారబట్టింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ రంగ కార్పొరేషన్ల కోసం తీసుకున్న పూచీకత్తు రుణాల వివరాలను గోప్యంగా ఉంచిందని ఆరోపించింది. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కోసం తీసుకున్న రుణాల వివరాలనూ బహిర్గతపర్చలేదని దుయ్యబట్టింది. ఆయా సంస్థలకు తీసుకున్న బడ్జెటేతర రుణాల వివరాలను ఆడిట్‌కు కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తింది. అంతేకాదు 15వ ఆర్థిక సంఘం సిఫారసులకు మించి రుణాలు తీసుకుందని పేర్కొంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో 29.7 శాతం మేరకు రుణాలు తీసుకునేందుకు అవకాశం ఉండగా.. బీఆర్‌ఎస్ సర్కారు 35.64 శాతం అప్పులు చేసిందని ఆక్షేపించింది. బడ్జెట్ నిర్వహణలోనూ లోపాలు ఉన్నాయని.. కేటాయింపుల్లేకుండానే దాదాపు 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని విమర్శించింది. ఇక బీఆర్‌ఎస్ సర్కారు తీసుకున్న పూచీకత్తు రుణాల్లో 90 శాతం సొమ్ములు ఐదు కార్పొరేషన్లకే అప్పగించిందని వివరించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సహాయక గ్రాంట్లను కూడా చాలా ఎక్కువగా అంచనా వేసిందని ఆరోపించింది. పన్నేతర రాబడి అంచనాలు కూడా చేరుకోలేకపోయిందని కాగ్ పేర్కొంది. 2021-23 మధ్య కాలంలో బీఆర్‌ఎస్ సర్కారు చేసిన అప్పుల్లో 80 నుంచి 84 శాతం మేర సొమ్ములు పాత రుణాల చెల్లింపులకే వెచ్చించిందని తెలిపింది. ఇది ఆరోగ్యకరమైన విధానం కాదని పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 'రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల నివేదిక'లో కాగ్.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్వాకాలను ఎండగట్టింది. ఈ నివేదికను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టింది.

### ఐదు సంస్థలకే 90 శాతం పూచీకత్తులు

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు ఇచ్చిన పూచీకత్తుల్లో 90% ఐదు సంస్థలదే భాగస్వామ్యమని తెలిపింది. కాళేశ్వరం కార్పొరేషన్‌కు రూ.64,652 కోట్లు, పౌర సరఫరాల సంస్థకు 50 వేల కోట్లు, డిస్కంలకు 27,852 కోట్లు, మిషన్ భగీరథ కోసం పెట్టిన తాగునీటి సరఫరా కార్పొరేషన్‌కు 22,428 కోట్లు, నీటి వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థకు రూ.12,953 కోట్ల రుణాలకు పూచీకత్తులు ఇచ్చిందని వివరించింది. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థకు రుణాల కోసం గ్యారెంటీలు ఇచ్చినా.. ఆ విషయాన్ని బహిర్గతం చేయలేదని కాగ్ ఆరోపించింది. 2023 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పూచీకత్తుల రుణాలు మొత్తం రూ.1,18,629 కోట్లుగా ఉన్నాయని తెలిపింది. డిస్కంల రుణాల్లో రూ.1600 కోట్లను తక్కువగా చూపిందని తెలిపింది. రుణ స్థిరీకరణ



విశ్లేషణ ప్రకారం.. చెల్లించాల్సిన ప్రభుత్వ అప్పులు గత ఐదేళ్లలో 12 నుంచి 19 శాతానికి పెరిగాయని ఆందోళన వ్యక్తం చేసింది.

### బడ్జెట్ నిర్వహణలో లోపాలు..

బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఖర్చు చేయడం 2022-23లో కూడా కొనసాగిందని కాగ్ తెలిపింది. దాదాపు 48 ఉప పద్దుల కింద రూ.8,985 కోట్లు ఇలా ఖర్చు చేసిందని ఆక్షేపించింది. 2022-23లో పన్నేతర రాబడుల కింద రూ.25,422 కోట్లు వస్తాయని గత ప్రభుత్వం అంచనా వేయగా.. రూ.19,554 కోట్లు మాత్రమే వచ్చాయని వివరించింది. పన్నేతరాల కింద భూములు, ఆస్తుల విక్రయం ద్వారా రూ.15,500 కోట్లు వస్తాయని అంచనా వేయగా.. రూ.791 కోట్లే వచ్చాయని వెల్లడించింది. గత మూడేళ్లలో పన్నేతర రాబడుల అంచనాలు ఎక్కువగా ఉంటున్నాయని, లక్ష్యాలను చేరుకోవడం లేదని తెలిపింది.

### గ్రాంట్లను ఎక్కువగా చూపారు

కేంద్రం నుంచి వచ్చే సహాయక గ్రాంట్లను ఎక్కువ అంచనా వేసి చూపారని ఆక్షేపించింది. 2022-23లో ఈ గ్రాంట్ల కింద ఏకంగా రూ.41,002 కోట్లు వస్తాయని అంచనా వేయగా రూ.13,179 కోట్లు మాత్రమే వచ్చాయని తెలిపింది. గత ప్రభుత్వం ప్రారంభించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకానికి బడ్జెట్‌లో కేటాయించిన మేర నిధులను ఖర్చు చేయలేదని కాగ్ పేర్కొంది. ఈ పథకానికి రూ.11 వేల కోట్లు, గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్యకు కేటాయించిన రూ.1000 కోట్లు, ఆయిల్‌పామ్ పెంపకానికి కేటాయించిన రూ.1000 కోట్ల నిధులను సంపూర్ణంగా ఖర్చు చేయలేదని తెలిపింది. దళితబంధు పథకానికి రూ.17,700 కోట్లు కేటాయించినప్పటికీ రూ.15,700 కోట్లు ఖర్చవలేదని, రైతు రుణమాఫీ కింద రూ.3,964 కోట్లను వ్యయం చేయలేదని వివరించింది.

### పెరిగిన జీఎస్‌డీపీ

రాష్ట్ర స్థూల ఉత్పత్తి(జీఎస్‌డీపీ) వృద్ధి చెందినట్లు కాగ్ తెలిపింది. 2018-19లో రూ.8,57,427 కోట్లు ఉండగా.. 2022-23లో రూ.13,13,391 కోట్లకు పెరిగిందని.. ఇది 15.09% వృద్ధి అని వెల్లడించింది. రాష్ట్ర సొంత పన్ను రాబడి కోవిడ్ కారణంగా 2020-21లో స్వల్పంగా తగ్గినా.. 2021-22లో గణనీయంగా పెరిగింది. 2022-23లో కూడా వృద్ధి కొనసాగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బీఆర్‌ఎస్ సర్కారు అంచనా వేసినదాని కంటే రెవెన్యూ మిగులు చాలా తక్కువగా ఉందని కాగ్ ఆక్షేపించింది.

# సరిపడా ఆస్పత్రులు, వైద్యులేరి?

హైదరాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జనాభాకు సరిపడా ప్రభుత్వాస్పత్రులు లేవని.. ఉన్నచోట్ల వైద్యులూ లేరని.. అవసరమైన స్థాయిలో పడకలూ లేవని కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) తీవ్రంగా ఆక్షేపించింది. తెలంగాణలో ఆస్పత్రులు, వైద్యుల కొరత తీవ్రంగా ఉందని.. ఒకస్థాయి ఆస్పత్రుల్లోనూ 45%, మరో స్థాయి ఆస్పత్రుల్లో 50% ఖాళీలున్నాయని పేర్కొంది. ప్రజావసరాలకు అనుగుణంగా సామాజిక ఆరోగ్య కేంద్రాలు(సీహెచ్‌సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ) ఉప కేంద్రాలు (సబ్‌సెంటర్స్) లేవని వెల్లడించింది. సీహెచ్‌సీలు 69%, పీహెచ్‌సీలు 25%, ఉప కేంద్రాలు 29% కొరతతో ఉన్నట్లు పేర్కొంది. ఈ మేరకు తెలంగాణలో ప్రజారోగ్యానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవల నిర్వహణపై 2016-17 నుంచి 2021-22 మార్చితో ముగిసిన ఏడాదికి కాగ్ ఆడిట్ సమీక్ష నిర్వహించి, నివేదికను విడుదల చేసింది. జనగాం, సిరిసిల్ల, హన్మకొండ జిల్లాల్లో సీహెచ్‌సీలే లేవని, చాలా జిల్లాల్లో పీహెచ్‌సీలు, సబ్ సెంటర్స్ సంఖ్య నిబంధనల మేరకు తగినన్ని లేవని తేల్చి చెప్పింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 35,004 పడకలు అవసరమైతే సర్కారు దవాఖానాల్లో కేవలం 27,996 ఉన్నాయని, 7,008 పడకల కొరత ఉన్నట్లు పేర్కొంది. ఆదిలాబాద్, హైదరాబాద్, హన్మకొండ జిల్లాల మినహా మిగతా అన్నింటా పడకల కొరత ఉన్నట్లు వెల్లడించింది. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్ నిబంధన ప్రకారం చూస్తే ప్రభుత్వ ఆస్పత్రుల్లో 45 శాతం ఖాళీలున్నాయి. మంజూరైన పోస్టులు, పనిచేస్తున్న సిబ్బంది మధ్యన భారీ తేడాలున్నాయి. వైద్యవిధాన పరిషత్తులో 10,822 పోస్టులు మంజూరు కాగా, 6196 మందే ఉన్నారు. ఎల్టీ పోస్టులు 391 మంజూరు కాగా, 181 మందే ఉన్నారు. ఆయుష్ విభాగంలో 2691 మంజూరు కాగా 1311 మందే ఉన్నారు అంటే 51 శాతం ఖాళీలున్నాయి. ఇక జిల్లా ఆస్పత్రుల్లో 1524 పోస్టులు మంజూరు అవ్వగా 696 ఖాళీలున్నాయి. వైద్యుల కేడర్‌లో 801 పోస్టులకు గాను 419 మంది, నర్సింగ్‌లో 638 పోస్టులకు 241 మంది నర్సులే ఉన్నారు. మెడికల్ కాలేజీల్లో అధ్యాపకుల కొరత చాలా తీవ్రంగా ఉంది. తనిఖీలు చేసిన 9 మెడికల్ కాలేజీల్లో అసోసియేట్ ప్రొఫెసర్ కేడర్‌లో 48శాతం, అసిస్టెంట్‌లో 40 శాతం ఖాళీలున్నట్లు కాగ్ రిపోర్టులో వెల్లడైంది.

## ఆస్తులు, అప్పుల విభజన

# పట్టించుకోని కేంద్రం

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకం జరగాల్సి ఉన్నా.. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సరైన దృష్టి సారించలేదని కాగ్ పేర్కొంది. 2023 మార్చి నాటికి క్యాపిటల్ పద్దు రూ.1,51,350 కోట్లు, అప్పులు, అడ్వాన్స్ పద్దు రూ.28,100 కోట్లు, డిపాజిట్లు రూ.4,473 కోట్లు, అనామతు పద్దు రూ.238 కోట్లు, జమల పద్దు రూ.310 కోట్లను పంచాల్సి ఉందని.. ఇందులో పురోగతి లేదని తెలిపింది.

## రూ.50 కోట్లు అన్నారు.. రూ.వేయి కోట్లు దాటింది

ఉమ్మడి రాష్ట్రంలో పనిచేసిన ఉద్యోగులకు విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం సేవా పింఛన్లు ఇస్తోంది. విభజన సమయంలో దీనికి రూ.50 కోట్లు అవుతుందని అంచనా వేశారు. అయితే ఏటా రూ.వేయి కోట్లకు పైగా ఖర్చవుతున్నట్లు కాగ్ వెల్లడించింది.

# రాబడి కన్నా వ్యయమే అధికం

**• సాగునీటి ప్రాజెక్టులపైనే గత ఐదేళ్లలో అధిక వ్యయం • కాళేశ్వరం, మిషన్ భగీరథకు ఎక్కువ ఖర్చు • రుణాలు చెల్లించేందుకు కార్పొరేషన్ల పేరుతో కొత్త అప్పులు • 15వ ఆర్థిక సంఘం పరిమితి దాటి 6 శాతం ఎక్కువ రుణాలు • ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులను దారి మళ్లించారు • గత ఆర్థిక సంవత్సరానికి కాగ్ నివేదిక విడుదల**

**మన తెలంగాణ** / హైదరాబాద్ : తెలంగాణలో రెవెన్యూ రాబడి కన్నా రెవెన్యూ వ్యయంలో ఎక్కువగా ఉందని కాగ్ నివేదిక పేర్కొంది. సాగునీటి ప్రాజెక్టుల పైనే గత ఐదేళ్లలో ఎక్కువ ఖర్చులు చేశారని తెలిపింది. ఇవాళ 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ రిపోర్ట్ అసెంబ్లీలో ముందుకు వచ్చింది. మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టులకు భారీగా ఖర్చు చేసినట్టు పేర్కొంది. తీసుకున్న రుణాలు చెల్లించడానికే ఎక్కువ ఖర్చులు చేసినట్టు పేర్కొంది. కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న రుణాలను మళ్ళీ అప్పులు చెల్లించడానికి వినియోగించినట్టు తెలిపింది. గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన పరిమితి కన్నా 6శాతం ఎక్కువ రుణాలు తీసుకున్నదని తెలిపింది. గత సంవత్సరం బడ్జెట్ లో పన్నేతర రాబడి అంచనాలు ఎక్కువగా వేశారన్నారు. ఎస్సీ అభివృద్ధి నిధుల్లో 58శాతం, ఎస్టిలో నిధుల్లో 38శాతం వినియోగం కాలేదన్నారు. ఖర్చు అయిన ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులను దారి మళ్లించారని కాగ్ నివేదికలో వెల్లడైంది. 202122 ఆర్థిక ఏడాదితో పోల్చితే రాష్ట జీఎస్డీపీ 2021 22తో పోలిస్తే 2022 23లో 16 శాతం




పెరిగిందని కాగ్ పేర్కొంది. రెవెన్యూ రాబడులు గణనీయంగా 25 శాతం మేర పెరిగాయని తెలిపింది. సొంత పన్నుల రాబడి 17 శాతం పెరిగిందని తెలిపింది. సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసిందని పేర్కొంది. 2022 23 బడ్జెట్ వెలుపలి రుణాలు రూ. 1,18,629 కోట్లుగా అంచనా వేసిందన్నారు. రాష్ట్రాభివృద్ధి రుణాలపై వడ్డీపై ఖర్చును తక్కువగా అంచనా వేశారని తెలిపింది. కేంద్రం నుంచి భారీగా గ్రాంట్లు వస్తాయని అంచనా వేశారని తెలిపింది. ఏపీ నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు వస్తాయని పేర్కొన్నా రాలేదని తెలిపింది. ఇండ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్ పామ్ పథకాల నిధులు కేటాయించినట్టు చూపించినా ఖర్చు కాలేదని వివరించింది.

### ఎజెండాపై ప్రతిపక్ష పార్టీల అసంతృప్తి

శాసనసభ ఎజెండాను అర్ధరాత్రి ఇవ్వడం పట్ల ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఎజెండా ఒకటి ఇస్తున్నారని, సభలో మరొక దానిపై చర్చ నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ప్రస్తావించారు. ఒక్క పొలిటికల్ పార్టీ కోరికల మీద, ఇష్టం మీద అసెంబ్లీ నడవకూడదని, అందరిని పరిగణలోకి తీసుకోవాలని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ప్రభుత్వానికి సూచించారు. ప్రతి రోజు మాకు ఎజెండా ఒంటి గంటకు వస్తుంది..మొన్న మాత్రం 1:40 గంటలకు వచ్చింది. అప్పుడు వస్తే సబ్జెక్ట్ మీద మేం ఎప్పుడు ప్రిపేర్ కావాలి. 25 ఏండ్ల నా అనుభవంలో ఇలా సభ జరగడం నేను ఎప్పుడు చూడలేదని అక్బరుద్దీన్ పేర్కొన్నారు.

# కేటాయించినవి ఖర్చు చేయలేదు

- అసెంబ్లీ ఆమోదం లేకుండానే కొన్ని పద్దుల్లో భారీ ఖర్చు
- భారీగా పన్నేతర రాబడుల అంచనాలు.. ద్రవ్యలోటును తక్కువగా చూపెట్టారు
- రుణాలు, అడ్వాన్సులు, అనివార్య ఖర్చులు పెరిగిపోయాయి
- ఆర్థిక నిర్వహణ విషయంలో గత ప్రభుత్వానికి కాగ్ అక్షింతలు
- సభలో రెవెన్యూ, ఆర్థిక రంగాల కాగ్ నివేదిక ప్రవేశ పెట్టిన ప్రభుత్వం

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తప్పు పట్టింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను తన నివేదికలో అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వానికి అక్షింతలు వేసింది. కేటాయింపులు, ఖర్చులు ఇష్టారాజ్యంగా జరిగాయని, కొన్ని పద్దుల్లో కేటాయించిన నిధులు ఖర్చు చేయలేదని, కొన్ని పద్దుల్లో మాత్రం అసెంబ్లీ ఆమోదం పొందకుండానే ఇష్టమొచ్చినట్లు ఖర్చు పెట్టిందని ఆక్షేపించింది. డబుల్‌బెడ్ రూం ఇళ్లకు రూ.11వేల కోట్లు, గొర్రెలు, మేకల కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు, ఆయిల్‌పామ్ పెంపకానికి రూ.1000 కోట్లు, దళిత బంధు కింద రూ. 15,700 కోట్లు, రైతులకు రుణమాఫీ కింద కేటాయించిన రూ.3,964 కోట్లు ఖర్చు చేయకపోవడాన్ని తప్పు పట్టింది. 2014-21 వరకు రూ.2,89,115 కోట్ల అధిక వ్యయం జరిగిందని కూడా వెల్లడించింది. గత మూడేళ్ల పన్నేతర రాబడుల అంచనాలను భారీగా వేశారని, కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయక గ్రాంట్లు రాకపోయినా అవే అంచనాలను రూపొందించారని తెలిపింది. సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లు ఎక్కువగా పెరిగిందని, పాలమూరు-రంగారెడ్డికి రూ.12,937 కోట్లు, కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.11,370 కోట్ల మూలధన వ్యయం ఎక్కువగా జరిగిందని వెల్లడించింది. ద్రవ్యలోటును ఆ ఆర్థిక ఏడాదిలో రూ.2,749 కోట్లు తక్కువగా చూపెట్టారని తెలిపింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో అనివార్య ఖర్చులు 43 శాతానికి చేరాయని, రుణాలు, అడ్వాన్సులు 150 శాతం పెరిగి మొత్తం బడ్జెట్‌లో 11 శాతానికి చేరాయని వెల్లడించింది. బడ్జెట్ వెలుపలి రుణాల విషయంలో స్పష్టత లేదని, డిస్కంల అప్పులను రూ.16వేల కోట్ల మేర తక్కువగా చూపెట్టారని కూడా కాగ్ ఆక్షేపించింది. ఈ మేరకు రెవెన్యూ, ఆర్థిక రంగాల కాగ్ నివేదికలను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది.

**పురపాలకశాఖ ఖర్చు చేసింది రూ. 7,990 కోట్లు**

పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు 2022-23 సంవత్సరంలో కేటాయించిన రూ.10,591 కోట్లలో ఖర్చు చేసిన మొత్తం రూ. 7,990 కోట్లు మాత్రమే. ఈ విషయాన్ని కాగ్ తన నివేదికలో స్పష్టం చేసింది. గ్రాంట్ కింద కేటాయించిన ఈ మొత్తంలో రూ. 3,832 కోట్లు సరెండర్ చేసిన మొత్తంగా పేర్కొంది. ఇందులో మెట్రో కనెక్టివిటీకి కేటాయించిన రూ. 500 కోట్లు పనులు ప్రారంభించనందున ఖర్చు కాలేదు. ఎయిర్‌పోర్టు మెట్రో కనెక్టివిటీకి కేటాయించిన రూ.378 కోట్లు కూడా అదే పరిస్థితిలో ఖర్చు కాలేదు. ఓఆర్ఆర్‌కు కేటాయించిన రూ.200 కోట్లు విడుదల కాలేదు. హైదరాబాద్ పట్టణ సముదాయం కోసం కేటాయించిన రూ.151 కోట్లు, భూముల సేకరణకు కేటాయించిన రూ.100 కోట్లు కూడా వెనక్కి వెళ్లాయి. మూలధన విభాగం కింద రూ.151 కోట్లలో కేవలం రూ. 20,000 మాత్రమే వినియోగించబడినట్లు తెలిపింది.

**కాంపాలో మిగిలిన రూ.1,114 కోట్ల బ్యాలెన్స్**

2022-23 ఆర్థిక సంవత్సరం చివర్లో రాష్ట్ర ప్రత్యామ్నాయ అటవీకరణ నిధిలో (కాంపా) రూ.1,114 కోట్లు మొత్తం మేర బ్యాలెన్స్ మిగిలిపోయిందని కాగ్ పేర్కొంది. ఈ ఏడాది సందర్భంగా రూ.68 కోట్లు ఈ నిధిలోకి జమచేసి, మొత్తంగా ఈ నిధినుంచి రూ.404 కోట్లు కేటాయించిందని తెలిపింది. 2019 ఫిబ్రవరిలో తెలంగాణ ప్రభుత్వం 'స్టేట్ కాంపన్సేటరీ అఫారెస్టేషన్ ఫండ్'ను ఏర్పాటు చేసిందని వెల్లడించింది.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ఫారము-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)
ఫైల్ నం. G1/995/2023 తేది : 31.07.2024
ఫైల్ నం. B/84/2024 తేది : 23.07.2024
108/2024 తేది : 31.07.2024
...RD3-LM3...
30.06.2017 ... 10-A ...
షెడ్యూలు-I

FOOD CORPORATION OF INDIA
Date : 02.08.2024
FCI, RO, హైదరాబాద్ PWS ... PWS ... HTC ... GeM ...

VIGNAN INS... TECHNOLOG...
An Autonomou...
Deshmukhi Vill., Pochampally Mdl., Yada...
Help Lines : 9000304263, 9000304...
ADMISSION NOTIFICATION
Application form for admission into First Year B.T...
"B" Seats for the academic year 2024-25 ...

# తెలంగాణ హరితనిధికి అసెంబ్లీ ఆమోదం లేదు

## కాగ్ స్పష్టీకరణ

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ ఖాతాకు (గవర్నమెంట్ అకౌంట్) వెలుపల తెలంగాణ హరితనిధి ఏర్పాటు వల్ల అందులోకి వచ్చే డబ్బు బయటే ఉండటంతో దీనిద్వారా అయ్యే వ్యయంపై శాసనసభ పర్యవేక్షణ లేకుండా పోయే అవకాశముంటుందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) పేర్కొంది. అందువల్ల ఈ నిధి ఏర్పాటుకు అసెంబ్లీ ఆమోదం (లెజిస్లేటివ్ అప్రూవల్) లేదని స్పష్టంచేసింది. దీంతో ఈ నిధి ఏర్పాటుకు అసెంబ్లీ ఆమోదం అవసరం లేదని, ఇది అధికార (ఎగ్జిక్యూటివ్ డొమైన్) పరిధిలోకి వస్తుందని 2023, ఆగస్టులో పీసీసీఎఫ్ పేర్కొన్నారని తెలిపింది. అయితే ఏ అధికారంతో ఈ నిధిని ఏర్పాటు చేశారనేది మాత్రం పేర్కొనలేదంది. 2025లో తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించగా, 2021 అక్టోబర్‌లో అప్పటి ముఖ్యమంత్రి తెలంగాణ హరితనిధిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారని తెలిపింది. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, సమాజంలోని ఇతర వర్గాల నుంచి విరాళాల రూపంలో వసూలుకు వీలు కల్పించారని వెల్లడించింది. ఈ నిధి నిర్వహణ విషయంలో అటవీశాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్నట్లు అందులో తెలిపారంది. దీని కింద వివిధ వర్గాల నుంచి సేకరించిన విరాళాలను భారతీయ స్టేట్‌బ్యాంక్ తెలంగాణ గ్రీన్‌ఫండ్ ఖాతాలో ఉంచారని వెల్లడించింది. దీని ద్వారా 2023, మార్చి 31 నాటికి రూ.35 కోట్ల విరాళాలను సేకరించగా, అందులో రూ.15 కోట్లు ఖర్చుచేయడంతో రూ.20 కోట్లు మిగులుగా ఉన్నాయని పేర్కొంది. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీకి కాగ్ నివేదికను సమర్పించింది.

# కేటాయింపులే... చేసిందేమీ లేదు!

• డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, దళితబంధు, గొర్రెల పంపిణీ పథకం నిధులు వృథా• ఇష్టారాజ్యంగా వ్యయాలు• అంచనాల్లో వైఫల్యం• భారీగా పెరిగిన అప్పులు• ఆర్థిక క్రమశిక్షణ లేమి• రాజ్యాంగంలోని 204 అధికరణ ఉల్లంఘనే • తాజాగా పెరిగిన రాబడులు• తూర్పారబట్టిన కాగ్ నివేదిక

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** అధిక వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఇచ్చిన క్రమబద్ధీకరణ పొందడంలో విఫలమైందని, ఇది రాజ్యాంగంలోని 204 అధికరణ ఉల్లంఘనేనని కాగ్ అక్షింతలు వేసింది. ప్రస్తుత ఏడాదిలో రూ.1,05,565 కోట్ల అధిక వ్యయం చేసి, 2014నుంచి 2021-22వరకు కేటాయింపులకు మించి రూ.2,89,115 కోట్లు అధిక వ్యయానికి గత ప్రభుత్వం తప్పు చేసిందని కాగ్ వెల్లడించింది. బడ్జెట్ కేటాయింపులు లేకుండా ఖర్చు చేయడం ఈ ఏడాది కూడా కొనసాగించారని, బడ్జెట్ కేటాయింపులు లేకుండా ప్రభుత్వం 48 ఉప పద్దుల కింద రూ.8985 కోట్ల భారీ మొత్తాన్ని ఖర్చు చేసిందని తప్పుపట్టింది. ఉదయ్ స్కీం కింద డిస్కమ్‌ల నష్టాలను తీసుకోవడంలో రూ.7,061 కోట్లు ఖర్చు చేసినప్పటికీ శాసనసభ ఆమోదం పొందడంలో విఫలమైందని ఆరోపించింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థలో రూ.122 కోట్ల పెట్టుబడులకు శాసనసభ ఆమోదం పొందడంలో ఫెయిలయ్యారని తప్పు పట్టింది. గత ఐదేళ్లుగా ఏపీ, తెలంగాణ మధ్య విభజిం చబడిన సేవా పింఛన్‌లు ఖర్చును నామమాత్రంగా రూ.50 కోట్ల కంటే



తక్కువగా అంచనా వేయడం జరిగిందని, వాస్తవ వ్యయం గత ఐదేళ్లుగా ప్రతీ ఏడాది రూ.1000 కోట్లకు మించిందని కాగ్ తెలిపింది. రాష్ట్ర అభివృద్ధి రుణాల మీద వడ్డీపై ఖర్చు నిరంతరం తక్కువగా అంచనా వేయడం జరుగుతోందని ఆక్షేపించింది.

రాష్ట్ర స్థితిగతులపై కాగ్ తాజాగా నివేదికను విడుదల చేసింది. తెలంగాణ అసెంబ్లీలో 2023 మార్చితో ముగిసిన ఏడాదికి సంబంధించిన రాష్ట్ర స్థితిగతులపై కాగ్ నివేదికను విడుదల చేసింది. 'రాష్ట్ర జీఎస్‌డీపీ 2021-22తో పోలిస్తే 2022-23లో 16 శాతం పెరిగింది... రెవెన్యూ రాబడులు గణనీయంగా 25శాతం వరకు పెరుగగా. రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం మేర తగ్గిందని కంప్ట్రోలర్ అండ్ జనరల్ (కాగ్) నివేదిక తెలిపింది. శుక్రవారం కాగ్ తన నివేదికలను శాసనసభకు వెల్లడించింది. 2023 మార్చితో ముగిసిన ఆర్థిక ఏడాదికి సొంత పన్నుల రాబడి కూడా గణనీయంగా 17 శాతం పెరిగిందని పేర్కొంది. ఇదే కాలంలో సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగింది. మార్చి 2023 నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగిందని తూర్పారపట్టింది.

జీఎస్‌డీపీలో రెవెన్యూ రాబడుల నిష్పత్తి 2021-22లో 11శాతంనుంచి 2022-23లో 12శాతానికి పెరిగిందని కాగ్ స్పష్టం చేసింది. రాష్ట్ర సొంత వనరుల రాబడి కోవిడ్ 19 కారణంగా 2020-21లో స్వల్పంగా తగ్గగా, 2021-22లో గణనీయంగా పెరిగిందని గుర్తించింది. 2022-23లో కూడా వృద్ధి రేటును 17 శాతం పైగా కొనసాగించిందని తెలిపింది. ఇది రూ.15,678 కోట్లకు పెరిగిందని, రెవెన్యూ వ్యయం, మూలధన వ్యయాల్లో, రుణాలు, అడ్వాన్సు లతో 50 శాతం పెరిగిందని తెలిపింది. మూడేళ్ల తర్వాత రెవె న్యూ మిగులు రూ.5,944 కోట్లను నమోదు చేసుకుందని ద్రవ్యలోటు జీఎస్‌డీపీ లక్ష్యంలో 5శాతం, రాష్ట్ర జీఎస్డీపీలో 2.48శాతం నమోదు చేసుకుందని కాగ్ తెలిపింది. రూ.2,749 కోట్ల వరకు ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారు. ఇందుకు సంచిత రుణ విమోచన నిధికి జమ చేయ కపోవడం, వడ్డీ బాధ్యతలు నెరవేర్చక పోవడం, నిర్ధారిత వాటా పింఛన్‌ను డిపాజి ట్ ఖాతాలోకి తక్కు వగా చూపడం వంటివి తప్పుగా తేల్చింది.

2022- 2023లో ప్రభుత్వం ఇచ్చిన రుణాలు, అడ్వాన్స్‌లు 150 శాతం మేర పెరిగాయి. సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలను ఏర్పాటు చేసింది. 2022-2023 బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనాగా ఉంది. ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,828 కోట్ల వరకు అందించింది. రాష్ట్రాభి వృద్ధికి సంబంధించి రుణాలపై వడ్డీపై ఖర్చు తక్కు వగా అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లను భారీగా అంచనా వేస్తున్నారు. ఏపీ నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు ఎటువంటి బకాయిలు రాలేదు. గొర్రెల పంపిణీ, ఇళ్ల పంపిణీ, ఆయిల్ పామ్ పథకాల నిధులు ఖర్చు కాలేదు. దళిత బంధుతోపాటు రుణమాఫీ పథకాలకు కేటాయిం పుల్లో భారీగా ఖర్చు కాలేదు' అంటూ కాగ్ తన నివేదికలో పేర్కొన్నది.

## 150శాతం పెరిగిన రుణాలు, అడ్వాన్సులు

రాష్ట్ర ఖజానాలో తప్పనిసరి ఖర్చులు 2022-23లో 46శాతంగా ఉన్నాయని కాగ్ పేర్కొంది. రాయితీలు తగ్గాయని తెలిపింది. రుణాలు, అడ్వా న్సులు 150శాతం పెరిగాయని ఆం దోళన వెలిబు చ్చింది. మొత్తం వ్యయాల్లో ఇవి 11 శాతంగా ఆర్థిక కానికి చేరాయని కాగ్ వెల్లడించింది. ప్రత్యేక కార్పొ రేషన్లు ఏర్పాటు చేసి తిరిగి వసూలు చేయదగిన రుణా లు రూ.72,998 కోట్లు ఉండగా వాటిలో ఎక్కు వగా కాళేశ్వ రానివేనని తెలిపింది. మిషన్ భగీరథ కార్పొ రేషన్‌కు తెచ్చిన నిధులు రీ పేమెంట్లు పేలవంగా ఉన్నాయని ఆక్షేపిం చింది. బడ్జెట్ వెలుపలి రుణాల విషయంలో స్పష్టత లేదని, వడ్డీలకు రూ. 8696కోట్లు, అస లు చెల్లిం పులకు రూ.3531 కోట్లు చేసిందని, కానీ ఏ వివ రాలు లేకుండా రూ.5602 కోట్లు పెట్టారని తప్పుపట్టింది.

రాష్ట్ర ప్రభుత్వ పూచీకత్తుల విలువ రూ.1,98, 244 కోట్లు కాగా, పౌరసరఫరాల సంస్థ రూ.50 వేల కోట్లు, విద్యుత్ నాభివృద్ధి సంస్థ రూ.398 కోట్ల పూచీ కత్తులను వెల్లడించలేదని గుర్తించింది. డిస్కంలకు చెందిన అప్పులు రూ. 16వేల కోట్లు తక్కువగా చూపా రని తెలిపింది. జీఎస్‌డీపీ సాధనలో విఫలమైం దని, వరుసగా మూడో ఏడాది 26.61శాతంతో జీఎస్‌డీపీలో మొత్తం చెల్లింపుల బాధ్యతలో 25శాతం సాధించ డంలో వెనుకబడిందని కాగ్ ఆక్షేపించింది. బడ్జెటేతర రుణాలను కలుపుకొని 15వ ఆర్థిక సంఘం పరిమితి జీఎస్‌డీపీలో 29.70శాతాన్ని రూ.1,18, 629 కోట్ల నిష్పత్తిని 35.64 శాతంగా ఉండగా, పరిమితికి మించి 5.94శాతం ఎక్కువగా చేసిందని కాగ్ తప్పుపట్టింది. తీర్చాల్సిన రుణాలలో కూడా తగ్గుదల నమోదైందని పేర్కొంది.

### సాగునీటి రంగానికి పెరిగిన అంచనాలు...

సాగునీటి పారుదల రంగంలో గడచిన ఐదేళ్లు పాలమూరు-రంగారెడ్డికి రూ.12,937 కోట్లు, కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.11,370 కోట్లుగా ఎక్కువగా మూలధన వ్యయం చేయడాన్ని ఎత్తి చూపింది. 2023 నాటికి పూర్తి కావాల్సిన నీటి పారుదల ప్రాజెక్టులు (1983-2018 మధ్యలో ప్రారంభమైనవి) 20 ఉన్నాయని. ఈ ప్రాజెక్టుల మీద రూ.1,73,564 కోట్లు ఖర్చు చేసిందని, వీటి అంచనా వ్యయం రూ.1,02,388కోట్లనుంచి రూ. 2,06,977కోట్లకు పెంచారని తప్పుపట్టింది.



### కొన్ని పథకాల నిధుకు ఖర్చు కాలే...

ఇళ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్‌పామ్ పథకాల నిధులు ఖర్చు కాలేదని స్పష్టం చేసింది. దళిత బంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపుల్లో భారీగా ఖర్చు కాలేదని వెల్లడించింది. డబుల్ బెడ్‌రూం ఇండ్లకు రూ.11000 కోట్లు, గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్‌కు సహాయంగా రూ.1000 కోట్లు, ఆయిల్‌పామ్ పెంపకం రూ.1000 కోట్లు ఖర్చు చేయలేదని పేర్కొంది. దళితబంధు పథకానికి ఖర్చుకాని కేటాయింపు రూ.15,700 కోట్లు, రైతులకు రుణమాఫీకి ఖర్చు చేయకుండా రూ.3,964 కోట్లు ఖర్చు చేయకుండా కేవలం కేటాయింపులు చేయడాన్ని తప్పుపట్టింది.రెవెన్యూ రాబడులు, వ్యయాల మధ్య అంత రాలు రెవెన్యూ ద్రవ్యలోటుకు దారి తీస్తుందని హెచ్చరించింది. రెవెన్యూ మిగులును ఎక్కువ చేసి చూపుతున్నారని కాగ్ ఆక్షేపించింది. మొత్తం వ్యయాల్లో గత ఐదేళ్లలో ప్రస్తుత మూలధన వ్యయం అత్యల్పంగా పేర్కొంది.

# ఆలస్యంతో అంతకంతకూ పెరిగిన భారం

**ఈనాడు, హైదరాబాద్:** ప్రాజెక్టుల నిర్మాణంలో ఆలస్యంతో వ్యయం గణనీయంగా పెరిగిందని 'కాగ్' పేర్కొంది. పనుల్లో జాప్యంతో వాటిపై ఖర్చుపెట్టిన మూలధన వ్యయం నాణ్యత మీదా ప్రతికూల ప్రభావం చూపుతుందని, రుణాలపై వడ్డీ చెల్లింపులు కూడా అదనపు భారమవుతాయంది. 2023 మార్చి 31వ వరకు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై అసెంబ్లీకి 'కాగ్' నివేదిక సమర్పించింది. ఇవీ ముఖ్యాంశాలు... గత ఐదేళ్లలో మూలధన వ్యయం రూ.1,02,177 కోట్లు. ఇందులో రూ.48,679 కోట్లు (47.6%) సాగునీటి రంగంపైనే ఖర్చుచేశారు. 2023 నాటికి పూర్తి కావలసిన సాగునీటి ప్రాజెక్టులు(1983 నుంచి 2018 మధ్యలో ప్రారంభమైనవి) 20 ఉన్నాయి. వీటి అంచనా వ్యయం రూ. 1,02,388 కోట్ల నుంచి రూ.2,06,977 కోట్లకు అంటే 102% పెరిగింది. వీటి మీద 2023 మార్చి 23 వరకు రూ.1,73,564 కోట్లు ఖర్చయ్యింది. 13 ప్రాజెక్టులకు సంబంధించి రూ.8,971 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. సాగునీటి ప్రాజెక్టుల వ్యయం కంటే వాటి వల్ల చేకూరే ప్రయోజనాలే ఎక్కువనే అంచనా ఆధారంగా వీటి నిర్మాణం చేపట్టారు. అయితే అవి పూర్తికాకుంటే ఆర్థికరంగ వృద్ధి విషయంలో ఆశించిన ప్రయోజనాలు రాష్ట్రానికి అందవు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఏ సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించి కూడా ఆర్థిక ఫలితాలను వెల్లడించడం లేదు.



**ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం కారణంగా పెరిగిన అంచనాల వివరాలు (వ్యయం రూ.కోట్లలో)**

| విభాగం | పూర్తికాని ప్రాజెక్టులు/ పనుల సంఖ్య | 2013-14లో అంచనా వ్యయం | 2022-23 నాటికి చేసిన వ్యయం |
|---|---|---|---|
| రోడ్లు | 216 | 2,800 | 1,656 |
| భవనాలు | 25 | 1,741 | 1,898 |
| వంతెనలు | 16 | 42 | 27 |
| సాగునీటి ప్రాజెక్టులు | 20 | 1,02,388 | 1,73,564 |
| ఇతరాలు | 3 | 1,433 | 1,209 |
| మొత్తం | 280 | 1,08,404 | 1,78,354 |

# శాసనసభ ఆమోదం లేకుండానే...

## 2014-22 మధ్య రూ.2,89,115 కోట్ల అధిక ఖర్చు

**ఈనాడు, హైదరాబాద్:** రాజ్యాంగం ప్రకారం శాసనసభ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నిధులు వ్యయం చేయకూడదు. ఒకవేళ ఖర్చుచేసినా... తరవాత తప్పనిసరిగా అనుబంధ వ్యయ వివరాలను సభలో పెట్టి ఆమోదం పొందాలని కాగ్ తెలిపింది. "తెలంగాణ ప్రభుత్వం కొన్నేళ్లుగా అధిక వ్యయాలు చేస్తున్నా సభ ఆమోదం పొందడం లేదు. రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి 2022 మధ్యకాలంలో ఏకంగా రూ. 2,89,115 కోట్లను బడ్జెట్ కేటాయింపులు లేకుండానే అధిక వ్యయం చేసినా శాసనసభ ఆమోదం పొందలేదు. ఇది రాజ్యాంగంలోని 204, 205 అధికరణలకు విరుద్ధం. ఉదయ్ పథకంలో తెలంగాణ ప్రభుత్వం 2017లో కేంద్రంతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ప్రకారం డిస్కంల పని తీరు మెరుగుపరచాలి. అలా చేయలేకపోతే నష్టాలు వస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. 2022-23లో డిస్కంలకు వచ్చిన రూ. 7,061 కోట్ల నష్టాలను రాష్ట్ర ప్రభుత్వం భరించింది. కానీ వాటికి ముందుగా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంతో అధిక వ్యయంగా కనిపిస్తోంది.



### అనుమతి లేకుండా ఉప పద్దులు

నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఏమైనా కొత్త ఉప పద్దులను ప్రారంభించే ముందు రాష్ట్ర మహాగణాధికారి ముందస్తు అనుమతిని తప్పనిసరిగా పొందాలి. కానీ 2022-23లో అనుమతి పొందకుండానే తెలంగాణ ఏకంగా 89 ఉప పద్దులను నిధుల వ్యయానికి ప్రారంభించి రూ. 15,817 కోట్లను కేటాయించింది. చివరికి రూ. 11,499 కోట్లను ఇందులో ఖర్చుచేసింది.

# వడ్డించారు.. వదిలేశారు!

ఈనాడు, హైదరాబాద్: బడ్జెట్‌లో కేటాయించి పైసా కూడా ఖర్చు చేయకపోవడం, కేటాయించిన మొత్తంలో చాలా తక్కువగా ఖర్చు చేయడం లాంటి లోపాలను 'కాగ్' ఎత్తి చూపింది. మూసీ ప్రక్షాళనకు 2020-21 నుంచి వరుసగా మూడేళ్లు బడ్జెట్ కేటాయించడం తప్ప వినియోగం లేదు. దళితబంధు కింద రూ. 15,700 కోట్లు కేటాయించి ఖర్చు చేయలేదు. వ్యవసాయ రంగంలో ఏటా కేటాయించిన మొత్తం కంటే రూ.4 వేల కోట్లు తక్కువ ఖర్చయ్యాయంది. ఇవీ ముఖ్యాంశాలు...

- హైదరాబాద్ నగర సముదాయ పథకం కింద ఖర్చు శూన్యం. నగరంలో ప్రగతి పనులకు ఐదేళ్లలో(2020-21 నుంచి) రూ.50 వేల కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. 2020-21 బడ్జెట్‌లో మూసీ ప్రక్షాళన, మూసీ పరీవాహక ప్రాంత పథకం, ఇంకా ఇతర అన్ని పథకాల కోసం రూ.10వేల కోట్లు కేటాయించినా వినియోగం కాలేదు. 2021-22లో రూ.2,600 కోట్లు, 2022-23లో రూ.200 కోట్లు కేటాయించినా ఖర్చు కాలేదు.
- రెండు పడక గదుల ఇళ్లు, ఆర్థిక మద్దతు పథకాలు, రైతులకు రుణ మాఫీ, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు మొదలైన వాటిలో 2020-21 నుంచి కేటాయింపులతో పోల్చితే ఖర్చు గణనీయంగా తగ్గింది.
- పట్టణాభివృద్ధి, సాంఘిక, గిరిజన సంక్షేమం, ఆసరా పింఛన్లు వంటి వాటిలో కేటాయింపు కంటే వ్యయం తగ్గింది. రోడ్లు-భవనాలు, పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటక రంగాల్లోనూ ఇదే పరిస్థితి.
- పాతబస్తీకి మెట్రో మార్గానికి రూ.500 కోట్లు, విమానాశ్రయ మెట్రో మార్గానికి రూ.378 కోట్లు కేటాయించినా పనులు ప్రారంభమవకపోవడంతో ఈ మొత్తాన్ని ఉపసంహరించుకొంది. ఓఆర్ఆర్, హెచ్ఎండీఏకు రూ.200 కోట్ల రుణం తీసుకొన్నా విడుదల కాలేదు.



ఈనాడు
పెరిగిందని
వ్యయం నా
కూడా అదన
లపై అసెంబ్లీ
మూలధన వ్య
నీటి రంగం
నుంచి 2018
1,02,388 క
2023 మా
ధించి రు
కంటే
నిర్మాణ
ఆశించి
నీటి

ఈనాడు

# పెద్ద పద్దు.. వ్యయం కద్దు

- **బడ్జెట్‌కన్నా రూ.85 వేల కోట్ల తక్కువ ఖర్చు**
- **2022-23 పద్దు విశ్లేషణలో వెల్లడి**
- **మూడు కాగ్ నివేదికలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం**



**ఈనాడు, హైదరాబాద్:** రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులకన్నా నిధుల వ్యయం తక్కువగా ఉన్నట్లు కాగ్ వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం 2022-23లో బడ్జెట్ కేటాయింపులకన్నా రూ.85,301 కోట్లను తక్కువగా ఖర్చు చేసినట్లు తెలిపింది. "రెవెన్యూ మిగులు రూ.5,944 కోట్లని ప్రభుత్వం చూపించింది. కానీ అన్ని పరిశీలిస్తే ఇది రూ.1,680 కోట్లేనని తేలింది. ఇదే ఏడాదిలో ద్రవ్య లోటును రూ.32,556 కోట్లుగా చూపారు. వాస్తవంగా అది రూ.35,305 కోట్లు. రాష్ట్ర రెవెన్యూ రాబడిలో జీతాలు, పింఛన్లు, పాత అప్పులపై వడ్డీలు, కిస్తీల వంటి తప్పనిసరి వ్యయం 46 శాతంగా నమోదైంది" అని వివరించింది. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం శాసనసభలో మూడు కాగ్ నివేదికలను ప్రవేశపెట్టింది. అవి... రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదిక 2022-23, రాష్ట్ర రెవెన్యూ రాబడుల రంగంపై 2021-22 నివేదిక, రాష్ట్ర ప్రజారోగ్య మౌలిక సదుపాయాలు-నిర్వహణ, వైద్యసేవలపై 2021-22 నివేదిక. రాష్ట్ర బడ్జెట్ అంచనాలు, వ్యయం, పద్దుల నిర్వహణ, అప్పులు, తిరిగి చెల్లింపులు, ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై మొదటి నివేదికలో వివరించింది. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, మోటారు వాహనాల పన్నుల వసూళ్లు, లోపాలపై రెండో నివేదికను ఇచ్చింది. రాష్ట్ర ప్రజారోగ్య మౌలిక సదుపాయాలు, నిర్వహణ, వైద్యసేవల అంశంపై మూడో నివేదికలో వివరించింది.

రాష్ట్రంలో వాణిజ్య పన్నుల వసూలులో ఎన్నో లోపాలున్నాయని కాగ్ తెలిపింది. "2021-22 నుంచి అంతకు ముందు ఐదేళ్లకు సంబంధించి మొత్తం 4,009 పన్ను చెల్లింపుదారుల కేసులలో రూ.1,825.12 కోట్లను తక్కువగా వసూలు చేసినట్లు తేలింది. అంతకుముందు ఏడాది(2021-22)తో పోలిస్తే రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి(జీఎస్‌డీపీ) 2022-23లో 16 శాతం, రెవెన్యూ రాబడులు 25 శాతం పెరిగాయి.

## 34 రోజులు చేబదులుతోనే నెట్టుకొచ్చారు

- రూ.82,823 కోట్లు తీసుకుని చెల్లించిన అదనపు వడ్డీ రూ.94 కోట్లు
- 2022-23 ఆర్థిక నిర్వహణపై కాగ్ నివేదికలో వెల్లడి

## పునరుద్ధరించడమో.. మూసివేయడమో!

- పనిచేయని సంస్థలపై నిర్ణయం తీసుకోండి: కాగ్
- 11 ప్రభుత్వరంగ సంస్థల నష్టాలే రూ.11,969 కోట్లుగా వెల్లడి

వివరాలు https://epaper.eenadu.net లో

# సొంత పన్నుల్లో టాప్

## • 17 శాతం పెరిగిన రాబడి • 2023 మార్చి నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగింది • ఇళ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్‌పామ్ పథకాలకు ఖర్చు చేయని నిధులు • నివేదిక విడుదల చేసిన కాగ్

**మన తెలంగాణ**/హైదరాబాద్: సొంత పన్నుల రాబడి గణనీయంగా 17 శాతం పెరిగిందని కాగ్ నివేదిక వెల్లడించింది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం, 2023–24లో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదికను విడుదల చేసింది. రాష్ట్ర జీఎస్‌డిపి 2021–22తో పోలిస్తే 2022–23లో 16 శాతం రాబడి పెరిగిందని కాగ్ పేర్కొంది. రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం పెరగ్గా, సొంత పన్నుల రాబడి గణనీయంగా 17శాతం పెరిగిందని తెలిపింది. సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగిందని, 2023 మార్చి నాటికి పూర్తి కావాల్సిన 20 ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరిగిందని కాగ్ ఈ నివేదికలో వెల్లడించింది. రూ.2,749 కోట్ల మేర ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారని కాగ్ వివరించింది. ఎపి నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదని ఈ నివేదికలో తెలిపింది. ఇళ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్‌పామ్ పథకాల నిధులను ఖర్చు కాలేదని కాగ్ స్పష్టం చేసింది. దళితబంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపులకు సంబంధించి ఖర్చు కాలేదని కాగ్ వెల్లడించింది.




### రుణాలు, అడ్వాన్సు 150 శాతం పెరిగాయి

2022–23లో ప్రభుత్వం ఇచ్చిన రుణాలు, అడ్వాన్సు 150 శాతం పెరిగాయని, సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసిందని తరువాయి 12లో

# సొంత పన్నుల్లో టాప్

(మొదటిపేజీ తరువాయి)

కాగ్ తెలిపింది. 2022–23లో బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా కాగా, ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ. 17,829 కోట్లు అందించిందని తెలిపింది. రాష్ట్రాభివృద్ధి రుణాలపై వడ్డీపై ఖర్చు తక్కువగా అంచనా వేస్తున్నారని, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను భారీగా అంచనా వేస్తున్నారని కాగ్ ఈ నివేదికలో పేర్కొంది. బడ్జెట్ నిర్వహణ, ఇతర లోటుపాట్లు అధిక ఖర్చు నేపథ్యంలో ప్రస్తుత ఏడాదిలో రూ. 1,05,565 కోట్ల మొత్తం అధిక వ్యయం అయ్యిందని కాగ్ పేర్కొంది. 2014,15 నుంచి 2021,22 వరకు కేటాయింపులకు మించి చేసిన రూ.2,89,115 కోట్ల అధిక వ్యయానికి రాష్ట్ర శాసన సభ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ పొందడంలో కూడా విఫలమయ్యిందని కాగ్ పేర్కొంది. ఇది రాజ్యాంగంలోని 204 అధికరణ ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపింది. బడ్జెట్ కేటాయింపు లేకుండా ప్రభుత్వం 48 ఉప పద్దుల కింద రూ.8,985 కోట్ల భారీ మొత్తాన్ని ఖర్చు చేసిందని పేర్కొంది. ఉదయ్ కింద డిస్కమ్‌లను నష్టాలను నుంచి బయటకు తీసుకురావడంలో రూ.7,061 కోట్లు ఖర్చు చేసినప్పటికీ శాసనసభ ఆమోదం పొందడంలో ప్రభుత్వం విఫలమైందని కాగ్ సూచించింది. రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థలో (రూ.122 కోట్లు) పెట్టిన పెట్టుబడులకు శాసనసభ ఆమోదం పొందడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని, ఐదు సంవత్సరాలుగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య విభజించదగిన సేవా పింఛనుల ఖర్చును నామమాత్రంగా రూ.50 కోట్ల కంటే తక్కువగా అంచనా వేసిందని, వాస్తవ వ్యయం ఐదు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రూ.1,000 కోట్లకు మించి అధికంగా ఖర్చయిందని తెలిపింది. అదేవిధంగా, రాష్ట్ర అభివృద్ధి రుణాల మీద వడ్డీపై ఖర్చు నిరంతరం తక్కువగా అంచనా వేసినట్టు పేర్కొంది.

## 2022,-23 సంవత్సరంలో పన్నుల రూపంలో రూ.25,422 కోట్లను అంచనా వేయగా....

2022,23 సంవత్సరంలో పన్నులు కాని రాబడి నుంచి అందుకోవలసిన మొత్తం రూ.25,422 కోట్లుగా అంచనా వేశారు. కానీ, రాబడి రూ.19,554 కోట్లు అని, ఇందులోనూ, (i) ఇతర రాబడి ద్వారా వచ్చిన రూ.5,723 కోట్ల ఆదాయం ప్రధానంగా డిపాజిటు ఖాతాలను జప్తు చేసినందు వల్ల వచ్చినవేనని కాగ్ తెలిపింది. (ii) ప్రధాన ఖనిజాలపై కప్పం (లేదా ముందుగా ఊహించని ముందస్తుగా చెల్లించిన రాయల్టీ కూడా ఉన్నాయని పేర్కొంది. పన్నులు కానీ రాబడిలో భూమి, ఆస్తి విక్రయం నుంచి రూ15,500 కోట్లు అందుతుందని ప్రభుత్వం అంచనా వేయగా, కేవలం రూ.791 కోట్లు మాత్రమే అందుకుందని, మూడు సంవత్సరాలుగా చూస్తే బడ్జెట్ అంచనాల్లో పన్నులు కాని రాబడి నుండి వచ్చే రాబడి అంచనాలు నిరంతరం ఎక్కువగానే ఉంటున్నాయని కాగ్ పేర్కొంది. కేంద్రం నుంచి సహాయక గ్రాంట్లుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.41,002 కోట్ల భారీ మొత్తాన్ని అంచనా వేయగా రూ.13,179 కోట్లు మాత్రమే అందుకుందని కాగ్ తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం అవాస్తవంగా రూ.25,555 కోట్లు ప్రత్యేక ప్యాకేజీగా, అదనపు కేంద్ర సహాయంగా అందుతుందని అంచనా వేయగా, ఇది భారత ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనల్లో కనబడలేదని, 2022,23 సంవత్సరానికి అందలేదని కాగ్ పేర్కొంది.

# 17 శాతం పెరిగిన పన్నుల రాబడి

- రెవెన్యూ రాబడుల్లో వృద్ధి నమోదు
- సొంత ఆదాయం లేని సంస్థలకు రుణాలు
- ఇష్టారాజ్యంగా సాగునీటి ప్రాజెక్టుల అంచనాలు పెంపు
- గొర్రెల పంపిణీ, డబుల్ ఇండ్లకు కేటాయింపులే తప్ప ఖర్చు సున్నా



- ఈ ఏడాది రెండో త్రైమాసిక ఆదాయం రూ. 48,790 కోట్లు, వ్యయం జూన్ వరకు రూ. 45,320 కోట్లు : 2023-24 కాగ్ నివేదిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర రెవెన్యూ రాబడులు గణనీయంగా పెరిగాయని కాగ్ నివేదిక వెల్లడించింది. 2023 మార్చితో ముగిసిన ఏడాదికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదికను ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో విడుదల చేసింది. రాష్ట్ర జీఎస్‌డీపీ 2021-22తో పోలిస్తే 2022-23లో 16 శాతం పెరిగిందని పేర్కొంది. రెవెన్యూ రాబడులు 25 శాతం పెరగగా, సొంత పన్నుల రాబడి 17 శాతం ...7లో

...మని, సరాఫకు కూడా కేటాయిస్తామని తెలిపారు.

# 17 శాతం పెరిగిన పన్నుల రాబడి

(మొదటిపేజీ తరువాయి)

పెరిగాయని నివేదిక వెల్లడించింది. సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ 2,06,977 కోట్లకు పెరిగిందని పేర్కొంది. రూ.2,749 కోట్ల మేర ద్రవ్యలోటు తక్కువ చేసి చూపించారని పేర్కొంది. 2022-23లో ప్రభుత్వ రుణాలు, అడ్వాన్సులు 150 శాతం మేర పెరిగినట్లు పేర్కొంది. సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు తీసుకోవడం వల్ల రీపేమెంట్ కష్టంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా వేసింది. ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,829 కోట్లు అందించిందని వెల్లడించింది. ఏపీ నుంచి తెలంగాణ విద్యుత్ కంపెనీలకు బకాయిలు రాలేదని తెలిపింది. ఇండ్లు, గొర్రెల పంపిణీ, ఆయిల్‌పామ్ పథకాల నిధులు ఖర్చు కాలేదని పేర్కొంది. దళితబంధు, రుణమాఫీ పథకాలకు కేటాయింపులే తప్ప ఖర్చు కాలేదని అని కాగ్ తన నివేదికలో పేర్కొంది.

### రుణాల సేకరణలో నిబంధనలకు తూట్లు

రాష్ట్ర ప్రభుత్వం సొంత రాబడి లేని సంస్థలు, ప్రాజెక్టుల పేర ఇష్టారాజ్యంగా రుణాలు తీసుకున్నదని కాగ్ వెల్లడించింది. కాళేశ్వరం, మిషన్ భగీరథకు తీసుకున్న రుణాలు రాష్ట్రానికి భారంగా మారాయని పేర్కొంది. 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన పరిమితి కన్నా 6 శాతం ఎక్కువ రుణాలను గత ప్రభుత్వం తీసుకున్నట్లు వెల్లడించింది. ఎస్సీ అభివృద్ధి నిధుల్లో 58శాతం, ఎస్టీ డెవలప్‌మెంట్ నిధుల్లో 38శాతం వినియోగం కాలేదని వెల్లడించింది. వాటిని ఇతర ఖర్చులకు దారి మళ్లించారని తెలిపింది. సొంత ఆదాయం కంటే, రుణాలపైనే ఎక్కువగా గత ప్రభుత్వం ఆధారపడిందని పేర్కొంది.. ఇప్పుడున్న రుణాలు తీర్చేందుకు రానున్న పదేండ్లలో రూ. 2.86 లక్షల కోట్లు సమీకరించాల్సి ఉందని కాగ్ స్పష్టం చేసింది.

### గుదిబండగా మారిన కాళేశ్వరం

రాష్ట్ర ఆర్థిక రంగానికి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పెనుభారంగా మారనుందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. 2022 మార్చి వరకు ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ.96,064 కోట్ల రుణం తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిందనీ, ఇందులో 2022 మార్చి నాటికి రూ.87,449.15 కోట్లు తీసుకుందని పేర్కొంది. 2035-36 నాటికి వడ్డీతో కలిపి రూ.1,41,544.59 కోట్లు తిరిగి చెల్లించాలని వివరించింది.

కాళేశ్వరం పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభమై అనుకున్న ప్రకారం నీటిని ఎత్తిపోస్తే కరెంటు చార్జీల కింద ప్రభుత్వం ఏటా రూ.10,374.56 కోట్ల చొప్పున రాబోయే పదేండ్లలో దాదాపు రూ.1,24,495 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని కాగ్ తెలిపింది. సాగునీటి ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.2,06,977 కోట్లకు పెరిగిందని వివరించింది.

### తొలి త్రైమాసికంలో పన్ను ఆదాయం

"రాష్ట్ర పన్ను ఆదాయం తొలి త్రైమాసికంలో దాదాపు రూ.3వేల కోట్లు పెరిగింది. మొదటి 3నెలల్లో పన్నుల ద్వారా రూ.34వేల కోట్లకుపైగా ఆదాయం రాగా మొత్తం రెవెన్యూ రాబడులు రూ.35వేల కోట్లకుపైగా ఉన్నాయి. కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో ఒక్క పైసా కూడా రాలేదు. జూన్ నెలాఖరు వరకు ప్రభుత్వం రుణాల ద్వారా రూ.13 వేల కోట్లు సమీకరించుకుంది. ఆర్థిక సంవత్సరం మొదటి 3 నెలల్లో ప్రభుత్వం రూ.45వేల కోట్లకుపైగా ఖర్చు చేసింది" అని కాగ్ పేర్కొంది.

గతేడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రాష్ట్రానికి పన్నులరూపంలో వచ్చే ఆదాయం పెరిగిందని వెల్లడించింది. తెలంగాణ వాటాగా కేంద్ర పన్నుల నుంచి రూ.3,635 కోట్లు, ఇతర పన్నుల ద్వారా మరో రూ.1,998 కోట్లు సమకూరాయని పేర్కొంది. ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఎఫ్ఆర్బీఎం పరిధికి లోబడి ప్రభుత్వం రూ. 13,180 కోట్ల రుణాలు తీసుకొందని వెల్లడించింది. దీంతో ఖజానాకు మొత్తం రూ. 48,790 కోట్లు చేరగా, జూన్ నెలాఖరు వరకు రూ. 45,320 కోట్లు ఖర్చు చేసిందని కాగ్ తన నివేదికలో చెప్పింది.

### నిధుల ఖర్చులో జాప్యం

2022-23లో కొన్ని పథకాలకు పైసా ఖర్చు చేయలేదని కాగ్ వెల్లడించింది. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం కోసం రూ. 11,000 కోట్లు, గొర్రెలు, మేకల పథకానికి రూ. 1,000 కోట్లు, ఆయిల్ పామ్ సాగుకు రూ. 1,000 కోట్ల కేటాయించినా, వాటిని ఖర్చు చేయలేదని పేర్కొంది. దళిత బంధు వంటి ప్రధాన పథకాలపై భారీ కేటాయింపులు చేసినా అందులో 10 శాతం కూడా ఖర్చు చేయలేదని వెల్లడించింది. రైతులకు రుణమాఫీ కోసం కేటాయించిన రూ. 3,964 కోట్లలో మొత్తం నిధులు అలాగే ఉన్నాయని తెలిపింది. వార్షిక ఖాతాల సమర్పణలో కొన్ని సంస్థలు వెనకబడ్డాయనీ, 29 అటానమస్ బాడీలు తమ వార్షిక ఖాతాలను సమర్పించలేదని తెలిపింది. దీనిపై వివరణ కోరినట్లు కాగ్ తన రిపోర్ట్‌లో స్పష్టం పేర్కొంది

# గ్రామీణాభివృద్ధి నిధిని వాడుకోలేదు

## కాగ్ ఆక్షేపణ

సాక్షి, హైదరాబాద్: గ్రామీణాభివృద్ధి నిధి (రూరల్ డెవలప్‌మెంట్ ఫండ్) కింద రూ.1,430 కోట్ల మేర పెద్ద మొత్తంలో నిధులు అందుబాటులో ఉన్నా, వినియోగించుకోకపోవడంపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ప్రభుత్వాన్ని తప్పుబట్టింది. 2018–23 వరకు ఐదేళ్ల కాలంలో ఈ నిధిని ఉపయోగించుకోలేదని, 2018–19లో ఈ నిధి ప్రారంభ బ్యాలెన్స్ రూ.1,285 కోట్లకుగాను రూ.145 కోట్లు తన వంతు కాంట్రిబ్యూషన్‌ను ఇవ్వడం మినహా, అప్పటి నుంచి ప్రతీ ఏడాది రూ.1,430 కోట్ల చొప్పున నిధి అందుబాటులో ఉన్నా వినియోగించక పోవడాన్ని కాగ్ ఆక్షేపించింది. శుక్రవారం అసెంబ్లీకి సమర్పించిన నివేదికలో కాగ్ ఈ అంశాన్ని ప్రస్తావించింది.

సమర్పించిన నివేదికలో కాగ్ ఈ అంశాన్ని ప్రస్తావించింది.

**ఎస్ఎఫ్సీని క్రియాశీలం చేయాలి..**

రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్సీ) యంత్రాంగాన్ని క్రియాశీలం చేసి.. పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కాగ్ సూచించింది. ఎస్ఎఫ్సీపై తామిచ్చిన నివేదికమీద అవసరమైన చర్యలు చేపట్టాలని సిఫార్సు చేసింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక.. ఏడాదిలోగానే ఎస్ఎఫ్సీ ఏర్పాటుపై గత ప్రభుత్వం 2015 మార్చిలో నోటిఫై చేసినా, 2018 జనవరిలో చైర్మన్, ఒక సభ్యుడిని నియమించిందని, అయితే టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్కు సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు జారీచేయలేదని పేర్కొంది. ఐతే ఎస్ఎఫ్సీ ద్వారానే 2020-25 వరకు కేటాయింపులు, పంచాయతీరాజ్ యాక్ట్, 2018లోని అంశాల వర్తింపు వంటివి చేపట్టిందని తెలిపింది. ఎస్ఎఫ్సీ సభ్యుల నియామకంలో జాప్యం, రాజ్యాంగపరంగా తప్పనిసరిగా చేయాల్సిన వాటిని అమలు పరచకపోవడంతో పాటు, తగిన సిఫార్సులు లేకుండానే నిధులు విడుదలయ్యాయని పేర్కొంది.

# ఆర్థికం అధ్వానం

## 63 వేల కోట్లు ఖర్చే పెట్టలే



### గత బీఆర్ఎస్ సర్కార్ 2022-23లో పెట్టిన బడ్జెట్‌పై కాగ్

**కేటాయింపులు రూ.2.77 లక్షల కోట్లు .. ఖర్చు మాత్రం రూ.2.14 లక్షల కోట్లు**

**దళితబంధు, డబుల్ ఇండ్లు, గొర్రెల పంపిణీకి పైసా ఇయ్యలే**

**కాళేశ్వరం, మిషన్ భగీరథ కోసమే ఎక్కువ అప్పులు**

**అప్పుల కిస్తీలు, వడ్డీల కింద పదేండ్లలో కట్టాల్సిన మొత్తమే రూ.2.67 లక్షల కోట్లు అని వెల్లడి**

**హైదరాబాద్, వెలుగు:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక నిర్వహణ అధ్వానంగా చేసిందని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) పేర్కొంది. సరైన అంచనాలు లేకుండా 2022-23 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని.. అందులో చెప్పిన మేరకు ఖర్చు చేయలేదని తెలిపింది. కేవలం బడ్జెట్‌ను ఎక్కువగా చూపేందుకు అంకెల గారడీ చేసిందని చెప్పింది. ఎంత ఆదాయం వస్తుంది? ఎంత ఖర్చు చేయాలి? అనే దానిపై ఓ లెక్కా పత్రం లేకుండా.. బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేసి, చివరకు ఖర్చు చేసింది కొంతేనని పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.2.77 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టి, ఖర్చు చేసింది రూ.2.14 లక్షల కోట్లు మాత్రమేనని వెల్లడించింది. ఓవైపు బడ్జెట్‌లో కేటాయింపులు చేసి, ఖర్చు చేయలేదని.. మరోవైపు అసెంబ్లీ ఆమోదం లేకుండానే దాదాపు రూ. 9 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపింది. గత ప్రభుత్వ తీరుతో అప్పుల కిస్తీలు, వడ్డీలకు కలిపి పదేండ్లలో (2023-24 నుంచి 2032-33 వరకు) ఏకంగా రూ.2.67 లక్షల కోట్లు చెల్లించాల్సి ఉందని చెప్పింది.

మిగతా 10లో

# ఆర్థికం అధ్వానం

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టారీతిన అప్పులు చేయడంతోనే ఈ దుస్థితి తలెత్తిందని పేర్కొంది. "ఎఫ్ఆర్ బీఎం పరిధి లోనే కాకుండా వివిధ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అడ్డూఅదుపు లేకుండా అప్పులు చేసింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ కార్పొరేషన్ల కిందనే ఎక్కువగా అప్పులు తీసుకుంది. కానీ ఆయా ప్రాజెక్టులు పూర్తయిన దాఖలాలు లేవు. సంక్షేమ పథకాల్లోనూ కోతలు పెట్టింది. డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితబంధు, గొర్రెల పంపిణీ స్కీమ్ లకు పైసా ఇవ్వలేదు. మరికొన్ని స్కీమ్ లకు అరకొరగా నిధులు రిలీజ్ చేసింది" అని కాగ్ తన రిపోర్టులో పేర్కొంది. మరోవైపు రాష్ట్రంలో పన్ను ఆదాయం పెరిగిందని, కానీ ఖర్చు అంతకుమించి అయిందని వెల్లడించింది.

**హైదరాబాద్ కు పైసా ఇయ్యలే..**

హైదరాబాద్ అభివృద్ధికి పైసా ఖర్చు చేయలేదని కాగ్ వెల్లడించింది. 2020-21లో రూ.10 వేల కోట్లు, 2021-22లో రూ.2,600 కోట్లు, 2022-23లో రూ.200 కోట్లు కేటాయించి.. ఏ ఒక్కసారి కూడా నిధులు రిలీజ్ చేయలేదని తెలిపింది. "విద్య, వ్యవసాయం, వైద్యారోగ్య శాఖలకు కేటాయించిన నిధుల్లో రూ.2,300 కోట్లు తక్కువగా ఖర్చు చేసింది. డబుల్ బెడ్రూం ఇండ్లకు రూ.11 వేల కోట్లు, గొర్రెల పంపిణీకి రూ.వెయ్యి కోట్లు, ఆయిల్ పామ్ సాగుకు రూ.వెయ్యి కోట్లు కేటాయించి చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయలేదు. దళితబంధు పథకం కింద రూ.15,700 కోట్లు,



రుణమాఫీ కింద దాదాపు రూ.4 వేల కోట్లు ఖర్చు కాకుండా మిగిలిపోయాయి" అని కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. రాష్ట్రంలోని 11 కార్పొరేషన్లు రూ.11,969 కోట్ల నష్టాల్లో ఉన్నాయని తెలిపింది. భూముల అమ్మకంతో రూ.15,500 కోట్లు వస్తాయని బడ్జెట్ లో అంచనా వేయగా, రూ.791 కోట్లు వచ్చాయని.. గ్రాంట్స్ ద్వారా వచ్చే నిధులు కూడా పెద్ద మొత్తంలో తగ్గాయని పేర్కొంది.